# పత్రికా ప్రకటన

తేది.31.08.2017.

## పదవీవిరమణ పొందిన ఏ.ఎస్.ఐ. కి ఆత్మీయ వీడ్కోలు

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్‌స్టేషన్లు మరియు విభాగాలలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీవిరమణ చేసిన అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎన్.వి.ఎస్.కె.హరినాథ్ (ఏఎస్ఐ నె.1042) వీడ్కోళ్ళ అభినందన సభ ది.31.08.2017న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ చేస్తున్న ఏ.ఎస్.ఐ. ని పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ సన్మానించి, పెంక్షన్ బెనిఫిట్స్ అందజేయడం జరిగింది.

కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ గారు, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, ఏ.ఓ. శ్రీ రాజాభాస్కర్, విజయవాడ పోలీస్ అసోషియేషన్ అధ్యక్షులు సోమయ్య, అసోషియేషన్ సభ్యులు మరియు పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు, సహచర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --